# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

ప్రత్యేక బులెటిన్ నెం. 4/2020 తేది:17.08.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. కావున రైతులు ఈ క్రింది సూచనలు పాటించవలసిందిగా కోరుతున్నాము.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాష్ట్రంలో వివిధ జిల్లాలలో భారీ వర్షాలు కురిసినందున వర్షాధార పంటలైన ప్రత్తి, కంది, మొక్కజొన్న, సోయాచిక్కుడులలో మురుగు నీటిని తీసివేయాలి.

**వరి**

- ముంపునకు గురైన వరి పొలాల్లో మురుగు నీటిని తీసివేయాలి మరియు తాత్కాలికంగా నత్రజని ఎరువులు వేయడం ఆపేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకుటకు అనుకూలం, తొలిదశ వ్యాప్తి నివారణకు, మురుగు నీటిని తీసివేసి 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన ప్రత్తిలో వడలు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు, 30 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మరియు 1 గ్రా. ప్లాంటోమైసిన్ మందును పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గూడ మరియు పూత రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన తర్వాత పైపాటుగా అదనపు మోతాదుగా ఎకరానికి 35 కిలోల యూరియా మరియు 10 కిలోల పోటాష్ వేసుకోవాలి.
- ప్రత్తిలో వర్షాలు ఆగిన తర్వాత, 10 గ్రా. మల్టి-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో ఫైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడిపి తెగులు వ్యాప్తి నివారించుకోవాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన  తర్వాత 10 గ్రా. మల్టి-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి

**మొక్కజొన్న**

- వర్షాలు ఆగిన  తర్వాత పైపాటుగా అదనపు మోతాదుగా  ఎకరానికి 30 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎర్వినియ ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 100 కిలోల వేప పిండి మరియు 4 కిలోల బ్లీచింగ్ పౌడర్ కలిపి పొలమంతా చల్లుకోవాలి.

**సోయాచిక్కుడు**

- వర్షాలు ఆగిన  తర్వాత సోయాచిక్కుడులో 10 గ్రా. మల్టి-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు  ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము.  తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901